చిన్నకథ

రచన

"మంజుశ్రీ"

పదకొండు గంటలప్పుడు ఇల్లు చేరేటప్పటికి తలంతా తిరుగుతున్నది. నాలుక తడి ఆరిపోతున్నట్లనిపించింది. నిలువ లేక పోతున్నాను. ఎలాగో నా గది చేరుకుని, కోటు వంకెన తగిల్చి, ఎక్కిమీద కూలబడిపోయాను. ఇలంతకాలా పాలంగా వుంది. నడిమి హాలులోనుంచి ఎడతెగకుండా ప్రవహిస్తున్న బ్రాహ్మణులు — మంత్రాలు కాని, వంట ఇంచేనుంచి వస్తున్న వాసనలు కాని, వాటి నిర్వీర్యమైన ఆసక్తిని రెచ్చగొట్టలేక పోతున్నాయి. ఇదివరలో నైతే ఆ వాసనలు వేట తాలూకో, అని, వీళ్ళు చదివే మంత్రాలు ఏ దేవుణ్ణి గురించి అని కానీ వ్యర్థమైన కుతూహలంతో ఆలో చిస్తుండేవాణ్ణి. ఆఫీసులో వుండగానే నా తల తిరగటం మొదలైంది. కాఫీ తెప్పించుకుంటే రుచించ లేదు. సిగరెట్ పొగ విపరీతమైన అసహ్యం రగుల్కొల్పింది. ఏని చేసుకోలేక సతమతమయ్యాను. ఇలాటి పరిస్థితులలోనే ఇల్లు చేరుకున్నాను.

అక్కయ్య పిల్లలు గోలగోలగా అరుస్తూ ఇల్లంతా తిరుగుతున్నారు. నడుమ నడుమ పెద్దవాళ్ళు వాళ్లను కసురుకుంటున్నారు. లోమ్మిదేళ్ల రమ నా గదిలోకి జొరబడి కాగితాలు, పేపరుమీద గెలికేస్తున్నది.

"ఎందుకే ఇక్కడికొచ్చావు?" అన్నాను. ఒక్కసారి వులిక్కిపడి "నువ్విక్కడే వున్నావయ్యా, డొంగమామయ్యా, ఇంకా నువు ఆఫీసునుంచి ఎప్పుడెప్పుడొస్తావా, అని— మే మంతా ఎదురుచూస్తున్నాం." అంది. వయ్యారంగా దగ్గరికి నడిచివచ్చి చొక్కా కాలరు వలువుతూ, "కత్తిర కావాలి మామయ్యా" అంటున్నది.

నేను దానిమాట తప్పించి "మేమంతా, అంటే ఎవరెవరే" అన్నాను.

"మేమంటే మేమే, ఇంట్లో వాళ్లం" అన్నది రమ.

"అంటే ఎవరెవరని?"

"అత్తయ్య నన్నిప్పటికి పదిసార్లు పీథి లోకి పంపించింది, నువ్వొస్తున్నావేమో చూడ మని, నువ్వేమో చల్లగా ఇక్కడొచ్చి కూర్చున్నావు?"

"ఎందుకో కనుక్కోలేక పోయినావూ?"

"ఏమో మరి, అయినా అడిగి రానా?"

"వద్దులే, మరి నువుకూడా ఎదురు చూస్తున్నావా?"

"నాకు తెలీదు, బాబో, కత్తిర ఎక్కడుందో చెప్పు. అవతల ముహూర్తం వేళమించి పోతోంది. సీతాయి కేకేస్తున్నది ఇక. దాని కొడుక్కి నా కూతుర్ని ఇచ్చి పెళ్లి చేస్తున్నాం. పెళ్లి కూతురికి పూలజడ వెయ్యాలి మామయ్యా కత్తిర ఇయ్యనా, రంగు కాయితాలు కత్తిరించాలి" రమ గుసగుస్తోంది.

దాని వాలకం చూసేటప్పటికి నాకు ఆపుకోలేని నవ్వొచ్చింది.

"అయితే మరి కట్టుమెంతే" అని అడిగాను.

"కట్టుమూ లేదు, కానుకా లేదు. వాళ్ల పిల్లవాడికి మా పిల్ల నచ్చింది. అంతే, ఇక పెళ్లి చేస్తున్నాం" అంది పెద్ద నాసనిలా చేతులు తిప్పుతూ.

"ఆసి, నీ యిల్లు బంగారం గానూ, కట్నం ఇయ్యకుండా పెళ్లి చెయ్యటం మహాపాపం, ఇదుగో యీ రూపాయి తీసికెళ్లి కట్నంచదివించు."

రూపాయి తీసుకొని రమ పరుగెత్తుక వెళ్లి పోయింది. నిండా దానికి తొమ్మిదేళ్లు లేవు. పిల్ల నచ్చటమెమంటే దానికి ఏమిటి తెలుసో? కొనవదీసి వాళ్ల కుర్రకుంక మా కుర్ర నాగన్నని ప్రేమించాడనో, ప్రేమించాడనో చెప్పలేదు. కత్తెర సంగతి మరచిపోయింది. యీ తొందరలో. పైన రూపాయి చేతి కొచ్చిన సంతోషం అంతా ఇంతా కాదు.

మా అమ్మాయ్య పూలను రమ కూడాలు పెళ్లి తాలూకు బాజా భజంత్రీలు వెలుతున్నట్టు నవలు గొప్పెస్తున్నాయి. రేకు రబ్బరు బోటు పుచ్చుకుని తాండేస్తున్నాడు. మేళ నాదు. బోటిలోకు నన్నాలు నాలుగ్యం వాలు నున్నాడొకడు. ఓ నిదిసిపిషాల తర్వాత ఆ సందడి తగ్గింది. ఎలా అయితే నేం నా మనవరాలి (రమ కూతురు) పెళ్లి సంక్షణంగా జరిగిపోయిన సూచనలు కానవచ్చినై. నేను సిగరెట్ కాల్చుకుంటూ, కిటికీలోంచి తెల్లటి పట్టు లనీ, దూరంగా అమ్మవే కైలు ఎట్టాలనీ నూస్తూ నడుకున్నాను. మెట్టుమీద ఏదో అలికిడి అయితే ఇంతలో తేరి కూచున్నాను. నలోజ కాదు. రమ. నూత్న దంపతులను నా. మొక్కించటానికి ఎత్తుకొచ్చింది. అవును! రూపాయి మహిమ! పోయేప్పుడు వాళ్ల బాజ నాల తాలూకు కానిని కందిస్తుం. కాస్త చింత

మా అమ్మాయ్య పూలను రమ కూడాలు పెళ్లి తాలూకు బాజా భజంత్రీలు వెలుతున్నట్టు నవలు గొప్పెస్తున్నాయి. రేకు రబ్బరు బోటు పుచ్చుకుని తాండేస్తున్నాడు. మేళ నాదు. బోటిలోకు నన్నాలు నాలుగ్యం వాలు నున్నాడొకడు. ఓ నిదిసిపిషాల తర్వాత ఆ సందడి తగ్గింది. ఎలా అయితే నేం నా మనవరాలి (రమ కూతురు) పెళ్లి సంక్షణంగా జరిగిపోయిన సూచనలు కానవచ్చినై. నేను సిగరెట్ కాల్చుకుంటూ, కిటికీలోంచి తెల్లటి పట్టు లనీ, దూరంగా అమ్మవే కైలు ఎట్టాలనీ నూస్తూ నడుకున్నాను. మెట్టుమీద ఏదో అలికిడి అయితే ఇంతలో తేరి కూచున్నాడు సలోజ కాదు. రమ. నూత్న దంపతులను నా. మొక్కించటానికి ఎత్తుకొచ్చింది. అవును! రూపాయి మహిమ! పోయేప్పుడు వాళ్ల బాజ నాల తాలూకు కానిని కందిస్తుం. కాస్త చింత

రచన

"మంజుశ్రీ"

పండు నా చేతిలో పెట్టి మరి పోయింది రమ. రమ అలా వెళ్లి పోగానే, నా చేతిలో ని భోజ్యాల కోసం కాచుకుని వున్న నేనల్లుడికి ఇచ్చే శాను వాటిని. వాడు ముఖమంత చేసుకుని, లోపలి చేసుకుని వెళ్లిపోయాడు. ఎలా అయితేనేం, సీతాయి అత్తగారూ అయింది. రమ కూతురి చెరవది లించుకుంది. నాకు నవ్వొచ్చింది. వీళ్ల పెళ్లిళ్లు ఇంత తేలిగ్గా చేస్తున్నారు. హాయిగా ఆడంబరం లేకుండా.

చెప్పటి గాలి తగులుతుంటే కిటికీ రెక్కలు సగం మూశాను. మళ్లీ నీరసంతో పక్కమీద ఓరిగిల బడ్డాను. గోడమీది గడియారం ఒంటి గంట చూపిస్తున్నది. ఎవ్వరూ నన్ను చూసే వాళ్లే లేరు. ఎవరి పనులలో వాళ్లు తల మునుకలవుతున్నట్టున్నది. నడిమి హాలులో బ్రాహ్మణులు మంత్రాలు ఆపేసి భోజనాలలో పడ్డట్టుంది. మరి గడబిడ తగ్గింది. వాళ్లు భోజనాలు చేసి లేస్తే గాని నలోజ నన్ను చూడటానికి రాదు. వాళ్లకేం తెలుస్తుంది నా బాధ, సెంట్రల్ క్యాబినెట్‌లో మంత్రుల నియామకం గురించి మా ట్లాడు తూ, నడుమనడుమ గారెముక్కలు పిరుచుకుంటూ నలోజ చేత ఇంకాస్త వేయించుకొండి అని బ్రతిమి లాడించుకుంటూ భోంచేస్తున్నారు. వాకు భోజనం తొందరగా వుంది. తలకాయ విపరీతంగా పగిలిపోతున్నది. నలోజ వొక్కసారైన యీ వేపు రాలేదు.ఏం వ్రతమో, ఏం ఉద్యాపనో, ఇవాళ నా తల పగిలిపోతోంది వొళ్లు కూడా వెచ్చగా వుంది. నలోజకు రమ చేత కబురంపవచ్చు. కాని ఆదరా బాదరా పరిగెత్తుకొస్తే అవతల వ్రతమంతా చెడిపోవచ్చు. అలానే మెదలకుండా పడుకున్నాను.

అలా ఎంతసేపు గడిచిందో, మెట్టుమీద పరిచితమైన పద ధ్వని విన్పించింది. ఇంతలోనే, "ఇప్పుడు మీరు పడుకున్నారేం, వొంట్లో బాపుందా, లేవండి, లేవండి" అన్నది నలోజ. నేను నలోజవేపు చూశాను. ఎప్పుడో పెళ్లినాడు పెట్టిన పట్టు చీర వంటినిండా చుట్టేసుకుంది. కట్టుకోవటం కాదు, చుట్టుకోవటమే— పనుపు వచ్చ రంగు పట్టుచీర, మామిడి పిందెల అంచు. రమ కూతురికి గౌను తొడిగితే ఎలా వుంటుందో, అలా వుంది నలోజ పట్టు చీరలో. బొట్టు కరిగి ముక్కుమీదికి జారుతున్నది.

"మీ బ్రాహ్మణులు భోంచేసి పోయారా" అన్నాను.

నలోజ అదే పనిగా నవ్వింది.

"అప్పుడే ఎలా, ఇంకా కొద్ది పని వుంది. మీరు లేచి చప్పున స్నానంచేసి మడి కట్టుకుంటే, వాళ్లకు వాయనాలిచ్చి పంపించవచ్చు. మీకు చాలా ఆలస్యమైంది. మొఖం అలా వాడిపోయిందేం?"

"ఇప్పుడు నేను స్నానం చెయ్యాలా?"

ఇటీవల మాస్కోలో జరిగిన టెలివిజన్ ప్రోగ్రాములో పాల్గొన్న భారతీయ విద్యార్థులు (ఎడమనుంచి తుడికి) ఎమ్. పరాస్కార్, జి. చక్రవర్తి, జిడ్. ముఖర్జీ

★ మైథిలి ★

"నా కోసం మిమ్మల్నిక బాధ పెట్టనుగా."

"ఇప్పుడు నేను స్నానం చెయ్యలేను సరూ."

"అలా అంటే, చేసేందంతా వ్యర్థమై పోతుంది. చప్పున మూడు నిముషాల్లో అంటు పోతుంది, లేవండి" అంది నలోజ.

నన్ను తాకటానికి సంకల్పించి, ఇంతలో మడిగట్టుకుని వున్నానన్న సంగతి గుర్తొచ్చి వుండటం వల్ల, కాస్త దూరంలో నిల్చుని నవ్వుకుంది.

"ఆఫీసు కీ పూటకి సెలవు రాసి పంపించండి" అంది.

"ఆ పని యీ పరకే అయింది" అన్నాను.

"మరి లేవండి" అన్నది నలోజ.

"వస్తున్నాను పద."

నలోజ వెళ్లిపోయింది.

రమ తుండుగుడ్డలు బుజాన వేసుకుని, నీళ్లు తోడి పెట్టానురా, మామయ్యా"— అంది వచ్చి.

నేను వెళ్లి స్నానం చేసి వచ్చాను.

తర్వాత నలోజ ఎక్కనే నిలబడి ఇష్టంలేక పోయినా, ఒక్కొక్కరి కాళ్లకే మొక్కి రూపాయి రూపాయి సమర్పించుకోవాల్సి వచ్చింది నలోజ సంతృప్తికోసం. కేవలం సరూ సంతృప్తికోసమే. నాకు నమ్మకమూ, తక్కువ, పైన వాళ్ల వ్యక్తిత్వంమీద గురిలేదు. ఏమైతేనేం నలోజ సంతృప్తిగా నిట్టూర్చింది. వాళ్లు వెళ్లిపోయారు.

నేను అలానే వచ్చి మళ్లీ పడుకున్నాను. కొద్దిగా చలి అన్పించింది. పది నిముషాల్లోనే చలి ఎక్కువై కప్పుకుని పడుకోవలసి వచ్చింది.

అరగంట గడిచిన తర్వాత రమ కాబోలు దుప్పటి తొలిగించి, నా ముఖంలోకి చూస్తూ, "అత్తయ్య పిలుచుక రమ్మంటోంది" అంది.

"అత్తయ్యను ఓసారి ఇలా రమ్మనిచెప్పమ్మా" అన్నాను. రమ వెళ్లిపోయింది.

రమ ఏమని చెప్పిందో, నలోజ ఆదరా బాదరా వచ్చేసింది.

"ఏమండీ" అంది గుమ్మంలోంచే.

ఆ కంఠంలో విస్వాంత, ఆ మనసులోని వ్యాకులత నా కళ్లు తెరిపించ చేశాయి.

నలోజ అప్పుడే నా గుండెలమీద చెయి పెట్టి చూస్తున్నది. నా పక్కనే కూచుంది.

"నా భర్మ, నా గ్రహచారం, నేను ఏది పెట్టుకున్నా ఇలా కావల్సిందే, లేకపోతే ఏమిటి? క్షణాలమీద జ్వరం పెట్టుకరవాలా....." నలోజ కంఠం బొంగురుపోయింది.

"వాళ్లంతా భోజనాలు చేశారా? అని అడిగాను.

"లేదండి, మీ రోసమే చూస్తున్నారు. రమ వచ్చి మామయ్య ముసుగెట్టుకుని నిద్రపోతున్నారు" అని చెప్పింది. అప్పుడే అనుకున్నాను మళ్లీ నా కేదో పరీక్ష ప్రారంభమైనదని నేను భగవంతుడికి ఎంత దగ్గరిగా సేవాలని చూస్తున్నానో, అంత దూరమవుతున్నాను. నా కింక ఏ వ్రతాలు వద్దు, ఏ పూజలూ వద్దు....."

"వెళ్లి భోజనం చేసిరా సరూ" అన్నాను నేను కల్పించుకుని. మూడు కాస్తోంది.

నా వైపు కసిగా చూసింది నలోజ. ఒంట్లో బాగులేకపోతే చెప్పకూడదూ, పైన నిత్తిన స్నాన మెందుకు చెయ్యాలి? నా కేలా తెలుస్తుంది మీ వొంట్లో సరిగ్గా లేదని, నా భర్మ నే నలా అనుకోలేదు. మీరూ స్నానం చెయ్యాలా అంటుంటే బద్ధకం అనుకున్నాను."

కొంగు చేతికి తగుకుని, ముఖం తుడుస్తూ "వెళ్లి భోంచేసి రద్దా" అన్నాను.

నలోజ లేచే సూచన లేం కన్పించటంలేదు.

"మూడు దాటింది. లేలే" అన్నాను.

"ఏమిటీ తొందర, ఎప్పుడొప్పుడు చెయ్యొచ్చులే" అంది.

రమ ఎట్లో పరిగెత్తుకొచ్చింది "అమ్మ పిలుస్తున్న దత్తయ్యా" అంటూ.

"అమ్మకు భోజనం చెయ్యమను రమా, అత్తయ్య కొద్దిసేపుండి వస్తుందని చెప్పు" అన్నది నలోజ.

రమ మళ్లీ పరిగెత్తు కెళ్లింది.

కాని నలోజ ఏమని ఊహించిందో అలా జరగ లేదు.

అక్కయ్యవచ్చి ఆ స్థితిలో మమ్మల్ని— చూసింది. నలోజ లేచి క్రింద నిలబడి, "చూడు వదినా, యీయనకి జ్వరం వచ్చింది" అన్నది.

"అంత గాభరాపడాల్సిన దేముంది సరూ. సాయంకాలానికి అదే తగ్గిపోతుంది" అంది అక్కయ్య.

అక్కయ్య కూడా నా వొళ్ళు చూసింది.

"అబ్బే. ఇట్టే తీసిపోతుందిలే" అన్నది.

కాని యీ సంభాషణ నలోజను తృప్తి పరచలేకపోయిందన్న విషయం నలోజముఖంలో స్పష్టంగా కనపడుతున్నది.

అక్కయ్య, నలోజతో క్రిందికి వెళ్లిపోయింది. నేను కళ్లు మూసుకుని నలోజనే ధ్యానిస్తున్నాను. కాని, నా ధ్యానాన్ని రమ చెడగొట్టింది.

"మామయ్యా, కత్తెర ఎక్కడుందో— చెప్పవూ" అంటూ వచ్చింది.

"ఎందుకే అన్నాను."

"పెళ్లి కూతురికి పూలజడ వెయ్యాలి మామయ్యా, ప్రాద్దున్న అత్తయ్య రంగు కాగితాలు కత్తిరించి ఇస్తానంది. సీతాయి రంగు కాయితాలు తెచ్చింది. ఎక్కడుంది మామయ్యా.

"అత్తయ్య ఇప్పుడు నీ మాట లేవీ పట్టించుకోదు" అన్నాను.

"అయితే, అమ్మ నడుగుతా, లేకపోతే సీతాయికి చేత నవుతుంది, అన లేదీ....."

"అలమారలో వుంటుంది చూడు, లేకపోతే అత్తయ్య నడుగుదువుగాని."

రమ కత్తెర తీసుకుని వెళ్లిపోయింది.

ఎండగాడ్పు ఉక్కు కలిగిస్తోంది.

దుప్పటి తొలగించి కళ్లు మూసుకుని పడుకున్నాను.

ఈ ఆత్మ సంచనకు అంతంటూ లేదు.

నలోజ నా కెంత దగ్గరకు వస్తున్నదో తలుచుకొంటుంటే నాకు భయం పుడుతోంది. నేను నలోజకు దగ్గర కాలేకపోతున్నాను. ఈ సంకెళ్లు దృఢతరమయ్యే కొద్దీ నాకు ఆత్మశాంతి వుండదు. కాని, నలోజ నా ఇంటికి వచ్చినప్పటి కంటే ఇప్పుడు మరీ సన్నిహితురాలైంది. సన్నిహితురాలు కాకూడదని కాదు. యౌవన దశలో జీవితం నాకు భయంకరమైన పరిస్థితులను సృష్టించి, ఎడతెగని సంశయాలలో బంధించి నన్ను నిర్దయగా చేసింది. తమ్ముడంగా ఒకటి రెండు సంవత్సరాలు నేను పూర్తిగా ఉన్మాదినైనాను.

కాని, యీ విపత్కర పరిస్థితులలో నేను మళ్లీ మనిషిగా జీవించటానికి మా అమ్మ దోహదం చేసింది. అందువలననే నలోజ నాకు అర్థాంగి అయింది. నేను ఇలాటి జీవితాన్ని ఇష్టపడేందలేదు. కాని, విధి నన్ను ఒక ఇంటివాణ్ణి చేసింది.

నలోజ నా ధ్యానాన్ని భంగం చేసింది.

"నిద్రపోతున్నారా?" అంది.

"లేదు నిన్ను ధ్యానిస్తూ పడుకున్నాను. ఇంత ఆలస్యం చేశావేం?"

నా మాటలు నాకే ఆశ్చర్యాన్ని కలిగించాయి. నేను అత్మవంచన చేసుకుంటున్నాను. తెలిసి తెలిసి అత్మవంచన చేసికోవటం కంటే దుఃఖ భాజనమైన సంగతి వేరొకటి వుండదు. నలోజను నే నేనాడూ ప్రేమించి వుండలేదు. కాని, నలోజ... నలోజ.... నాకు సాంత్వన కలుగ జేస్తున్నది. నన్ను ప్రేమిస్తున్నది.

"అలానా. అయితే ఎందుకు పిలిపించలేదు. రమ చేత కబురంపించాల్సింది కదూ."

నేను నలోజ ముఖంలోకి చూస్తున్నాను.

"నే నెప్పుడైనా మీరు పిలుస్తున్నారంటే రానంటానా. మీ గుండెల్లో వన్నుకుంటే నేనే వచ్చి వాల్తాను కదూ."

నాకు వెంటనే మైథిలి గుర్తొచ్చింది.

అబ్బ! దుస్సహ విషాదగాథ!

అవాళ, ఆలోజ నేను ఇలానే మంచంలో జ్వరంలో మూలుగుతుండగా మైథిలి ఇలానే అన్నది.

ఏ నాటి మాట!

నా గుండెలో రగులు విషాద స్మృతి అది.

అవాళ మైథిలి అలానే అలంకారాలతో మెరసిపోతూ నా వద్దకు వచ్చింది.

నేను మంచంలో వున్నాను.

మైథిలి పక్కనున్న కుర్చీలో కూర్చున్నది.

"నువు వస్తావనే ఆశ అంతరాల్లో ఎక్కడో తళుక్కుమని మెరుస్తున్నది. ఇంతలో మళ్లీ అంత అదృష్టమా అని అనిపిస్తోంది. కాని, చివరకు నా ఆశ జయించింది. నువు వచ్చావు."

"చిత్రంగా మాట్లాడుతున్నావు" నైథిలి అందంగా నవ్వుకుంది.

"అతడుంతా వెళ్లిపోయారా?"

"నాకు మొగుడు పుట్టి పరిగెత్తుకొచ్చాడు."

"ఏం....."

"నువ్వు ఏయం. నాకు అలా అన్నాడు తాడు జాలా."

ద్రాక్షపళ్ళు చేతిలో పెట్టుకోయ్యాను.

"అసలేని చిన్నపోయాను. ఇవాళంతా ఉసుపే" అంది మైథిలి అలసటను జూపుతూ అంటంగా.

"ఆ అప్పుడ్కం నాకు తెలిపాలి." అన్నాను.

మైథిలి నవ్వింది.

ఆ నవ్వు చూస్తే నాకు ఎక్కడ అనిపిస్తుంది.

ఆ నవ్వు నిజమైన నిష్కపటాంతరాళమున్న నవ్వుగా వుంటుంది. ఆ నవ్వు ఉజా కలిగిస్తుంది. మాటలకు చెందనిది, శిశువులు నవ్వినట్లుంటుంది.

"మైథిలి" అన్నాను తీపులు నిండిన దగ్గుత్తులతో "నిమిటి. నువు కూడా ఏదో ప్రార్థన మొదలెట్టేలా వుంది. దండలు చదివితే నుళ్లో దొరకకుండా పారిపోతాను సుమా!

నా గొంతు మూగబోయింది.

నేను మైథిలివేపు చూస్తూ కాలప్పు గడుపుతాను.

మా పనిన కాఫీ తీసుకొచ్చింది.

ఒక్కొక్క చుక్క పెదాలు తడుపుతుండగా మైథిలి నా కేసి చిత్రంగా చూసింది. ఆ చూపులోని భావం ఏమని చెప్పను?

ద్రాక్ష గుత్తిలోని ఓ పండు చప్పరిస్తూ నేను కుంటూ "నేను రెండు రోజులో ఊరి కెళ్తున్నాను" అన్నాడి.

నాకు ఆ మాట మధురంగా ధ్వనించలేదు. "మళ్లీ వారంలో తిరిగి వస్తాను."

ఈ మాటలు నా కొకింత సాంత్వన.

నా కళ్లలోకి చూస్తూ ఆలానే కూచుండి పోయింది.

కొద్దిసేపు గడచిన తర్వాత "నా జ్వరం తగ్గేంతవరకూ వుండకూడదా ఇక్కడే" అన్నాను దిగులుగా. మైథిలి నాకేసి చిత్రంగా చూసింది. చిన్న పిల్లలాగా "ఎందుకంత భయం?" అంది.

"నువు లేకపోతే నాకు జ్వరం తగ్గదేమో?"

"ఛా, ఛా, రోజు రోజుకి చిన్న పిల్లాళ..." తరువాతి మాట పూర్తిచేయలేదు.

"ఇప్పు డేమంత అవసరం, నువు వెళ్లాలా?" అన్నాను.

"మా మేనమామకి జబ్బుగా వుందట. నేను వెళ్లి చూసి రావాలి. పోనీ ఐద రోజల్లో వస్తాను లేమ్మా. దిగులుపడకు."

మైథిలి అమ్మవలె మాట్లాడగలదు.

"నీ ఇష్టం" అన్నాను.

లేచి రైటు వెలిగించింది.

"నీ కోసం అతిథు లెవరైనా వస్తారేమో కాస్త ఆలస్యంగా కూడా వస్తుంటారుగా. ఇక వెళ్ళు" అన్నాను.

"ఏం మునిగి పోలేదులే. నువు రాకపోయిన తర్వాత ఎవరు వచ్చినా..." తర్వాత ఏమి చెప్పటానికి తోచలేదు. మైథిలి కళ్లు మిలమిల మెరిశాయి.

నిన్న సాయంత్రం అన్నయ్యని బ్రతిమిలాడి ఓ ఉంగరం తెప్పించాను. నీలపు రాయితో ముద్దులు మూట కడుతున్నది. ప్రాద్దుటి నుంచి ఇవాళ నేను లేవగలనని, అందరి అతిథుల వలెనే నేనూ మైథిలి వద్దకు వెళ్లగలనని, దీనిని ఆమె పుట్టినరోజ కాన్కగా బహూకరించగలనని ఆశించాను. కాని, నా ఆశ నిరాశ అయిపోయింది. మరీ సీదనం వచ్చి పడింది. అలానే నేను లేచి వెళ్లగలను. కాని, వదిన నన్ను బాగుశయ్యను విడువనియ్యదు. అన్నయ్యకు తెలిస్తే బాగుండదు.

ఇలా దైన్యంతో కొట్టుమిట్టాడుతున్నాను. నా ఆత్మ మైథిలిని అంటి పెట్టుకునే వుంది. నీరసించినా నా శరీరం యీ పక్కమీద పడుకుని వుంది. కాని, ఎక్కడనో, ఏ మూలో నాలో మినుకు మినుకు మనే దీపిక నాలో ఉజ్జ్వలంగా ప్రకాశించింది. నా ఇంటికి మైథిలి వచ్చింది. వస్తూనే నాకు వెలుగు తెచ్చింది. ఇంత వెన్నెలనూ....

ఇక నాకు భయం లేదు.

కాని, మైథిలి ఊరినుంచే వెళ్లిపోతున్నదట. ఈ తలంపు నన్ను నిలవనియ్యదు.

కాని మైథిలి... వెళ్లాలి. వెళ్లక తప్పదు.

నేను అనుకుంటున్నట్లు కాకుండా తాను వెళ్లిపోతున్నట్లు నాకు తెలియజెయ్యటానికి వచ్చిందేమో!

ఎందు కీ ఆలోచనలు నన్నిలా వేధిస్తున్నాయి. నా లోని దుర్బలతనాన్ని విధంగా ఆలోచనలకు వశుణ్ణి చేస్తున్నది. మైథిలి చెయ్యి చేతిలోకి తీసుకున్నాను. తలగడ క్రింద చిన్న భరిణలోని ఉంగరాన్ని తీసుకుని వేలికి తొడిగాను. మైథిలి వదనం రాగరంజితమైంది.

"ఇది నీ పుట్టిన రోజు కాన్క. ఇంతకన్నా ఇంకేమీ ఇవ్వలేకపోతున్నాను. లీదవాళ్లే—అనుగ్రహించు" అన్నాను.

మైథిలి చిన్న నవ్వునవ్వి "అనుగ్రహించాను" అన్నది ప్రసన్నమైన దేవి భక్తునిలో వలె.

"మరి వెళ్లొస్తాను. ఉత్తరం రాస్తానులే" అంటూ వెళ్లిపోయింది. వాకిలి దాటేవరకూ నా కళ్లు ఆమె నీడను స్పృశిస్తూనే వున్నాయి.

ఆమె వెళ్లిపోయింది. ఆ రాత్రి నాకు సుఖంగా నిద్రపట్టింది. మర్నాటి జ్వరం తగ్గిపోయింది.

రెండురోజులు గడిచాయి. మూడు రోజులు గడిచాయి. వారం గడిచింది. మైథిలి రాలేదు. మైథిలినుంచి ఉత్తరం కూడా రాలేదు.

పదిరోజులైంది. అబ్బ! ఆ రోజు ఎంత చెడ్డరోజు! మైథిలి ఉత్తరం వ్రాసింది.

తనకు తీవ్రంగా జ్వరం వస్తున్నదట.—హాస్పిటల్‌లో అడ్మిట్ చేశారట. వెంటనే వచ్చేయి. వస్తావు కదూ, గాభరా లేదులే. ఇదీ సారాంశం.

నేను వెళ్లాను.

చిక్కి పుల్లలాగా నీరసించి పోయింది.

ముఖం చాలా కళగా వుంది.

ముఖమంతా వెలిసిపోతుందనా పెదవులమీద ఎంతు ఏ చిరునవ్వు.

"నేను బ్రతకనేమో! ?"

.....

"ఎందు కలా నేరం చేసినవాడిలా నిలబడతావు. చూడు. నా కళ్లలోకి చూడు."

.....

"ఛీ, పిచ్చబ్బాయీ....."

నేను అక్కడే వంగి అటూ ఇటూ చూసి వేడిగా మాడిపోతున్న పెదాల్ని ముద్దెట్టుకున్నాను.

అంత నీరసంలోను ఎంత కోపం!

చేనేత పరిశ్రమకు పరపతి, మార్కెటింగ్ సౌకర్యాలు

రచన

శ్రీ అక్షర కోటయ్య

ప్రభుత్వం చేనేత పరిశ్రమాభివృద్ధికి అన్ని లోపాలలోను యిటీవల చాలా పని ప్రణాళిక మంత్రి చేసి ప్రణాళిక చేసి పరిశ్రమ మీదను నేలో ఆశాభావం కలిగిస్తున్నది. చేతలో మీదటివ్వ తరాలనుండి గా ఏ పరిశ్రమలు చేసిన పరిశ్రమలు నిలుపుకుంటూ వస్తున్నారు. వస్త్ర పరిశ్రమ యనగా ప్రపంచంలో ఎక్కడ ఎవరికి ఎలాంటి వస్త్రాలు కావాలో ఆ వస్త్రాలను తయారు చేసి ఎగుమతి చేయటం భారతదేశం ప్రత్యేకత. ఇప్పటికీ ఇంగ్లండు, ఇటలీ, సింగపూర్, ఇండోనేషియా, సిలోన్ మొదలగు దేశాలలో మన చేనేత వస్త్రాలకు విపరీతమైన డిమాండు వున్నది. ఈ వస్త్రాలు ఎగుమతి అయినవి అయినవి ఎగుమతి అయిన దేశాలలో మన దేశపు వస్త్రాలకు ఎంతో ప్రాచుర్యం వుంది. ఇటీవల ఇంగ్లండు, ఇటలీ, సింగపూర్ దేశాలలో మన చేనేత